

సరస్వతిగూడలో ఓటుహక్కు వినియోగించుకున్న
జడ్పీచైర్‌పర్సన్‌అనితా హరినాథ్‌రెడ్డి, జడ్పీటీసీ జంగారెడ్డి



మీర్‌పేటలో ఓటు హక్కు వినియోగించుకొని
సిరా గుర్తు చూపిస్తున్న మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి



గంగారం తండాలో ఓటింగ్ వివరాలను
తెలుసుకుంటున్న జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితాహరినాథ్‌రెడ్డి

# ప్రశాంతంగా పోలింగ్

- ఉదయం నుంచే బారులు తీరిన ఓటర్లు
- నియోజకవర్గంలో 55.40 శాతంగా పోలింగ్ నమోదు



మొదటి సారి ఓటేసిన భారత రత్న



సాయి కీర్తి



ఓటు హక్కును వినియోగించుకొని సెల్ఫీ తీసుకుంటున్న కుటుంబ సభ్యులు



సౌత్ ఆఫ్రికా నుంచి
ఓటేసేందుకు వచ్చిన దంపతులు



ఓటు వేసి వస్తున్న వికలాంగుడికి నమస్కరిస్తున్న మంత్రి,బీఆర్‌ఎస్ అభ్యర్థి సబితాఇంద్రారెడ్డి

బడంగ్‌పేట, నవంబర్30: మహేశ్వరం నియోజక వర్గం వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఉదయం 7 గంటలకు పోలింగ్ మొదలైంది. ఉదయం 9 గంటలకు 5శాతం, 11 గంటలకు 12.83 శాతం, 3 గంటలకు 39.47 శాతం పోలింగ్ నమోదైంది. మధ్యాహ్నం తర్వాత పోలింగ్ మందకొడిగా సాగింది. సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ 55.40 శాతంగా నమోదైంది. కొనసాగింది. వృద్ధులు, వికలాంగులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**పోలింగ్ సరళిని తెలుసుకున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి**

మహేశ్వరం నియోజక వర్గంలో జరుగుతున్న పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్న ఓటింగ్ సరళిని మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలుసుకున్నారు. ఓటు వేయడానికి వచ్చిన ఓటర్లతో మంత్రి ఆప్యాయంగా పలకరించారు. జిల్లెలగూడ, మీర్‌పేట, బడంగ్‌పేట, బాలాపూర్, జల్‌పల్లి, తుక్కుగూడ, మహేశ్వరం తదితర ప్రాంతాల్లో మంత్రి పోలింగ్ కేంద్రాలను పరిశీలించి తెలుసుకున్నారు.

**కందుకూరు మండలంలో...**

కందుకూరు, నవంబర్ 30 : కందుకూరు మండలంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5 వరకు పోలింగ్ జరిగింది. ఉదయం మంద కోడిగా ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం వరకు ఊపందుకుంది. 51వేల 40మంది ఓటర్లకు గాను 61పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ తీగల అనితా రెడ్డి సరస్వతిగూడలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. జడ్పీటీసీ బొక్క జంగారెడ్డితో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డిల దంపతులు కందుకూరులో ఓటు హక్కును వినియోగించుకున్నారు.బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి మంత్రి సబితా ఇంద్రారెడ్డి కందుకూరు, గూడూరు గ్రామాల్లో పర్యటించి ఓటింగ్ సరళిని నాయకులను అడిగి తెలుసుకున్నారు.

**సరూర్‌నగర్, ఆర్కేపురం డివిజన్లలో...**

ఆర్కేపురం, నవంబర్ 30 : మహేశ్వరం నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతాలైన సరూర్‌నగర్, ఆర్కేపురం డివిజన్లలోఎన్నికలు ప్రశాతంగా ముగిశాయి. ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు 33.16 శాతం నమోదైంది. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు పోలింగ్ మందకొడిగా సాగింది. ఓటింగ్‌కు వచ్చే ఓటర్లకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు. ఆర్కేపురం డివిజన్‌లో ఎన్టీఆర్‌నగర్ కూరగాయల మార్కెట్, పానినీయ గ్రామర్ స్కూల్, సరూర్‌నగర్ వీఎంహోం పాఠశాల, అంబేద్కర్ నగర్ ప్రభుత్వ పాఠశాల పోలింగ్ కేంద్రాల వద్దనే ఓటర్లు కనిపించారు. సరూర్‌నగర్ డివిజన్ భగత్‌సింగ్‌నగర్‌లోని పోలింగ్ బూత్, ఆర్కేపురం డివిజన్‌లోని పోలింగ్ బూత్‌ల ఓటింగ్ పక్రియను ఎమ్మెల్యే అభ్యర్థి సబితాఇంద్రారెడ్డి పరిశీలించారు.

**కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు**

అధికారులు, పోలీసులు పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో పోలీస్ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఓటు వేసే అభ్యర్థుల, గుర్తిపు కార్డు, ఓటర్ ఐడీ కార్డులను క్షుణంగా పరిశీలించి లోనికి పంపించారు. పోలింగ్ కేంద్రాల వద్ద అవాఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశామని పోలీస్ ఉన్నతాధికారులు తెలిపారు.



ఆర్కేపురంలో ఓటు హక్కు వినియోగించుకున్న వృద్ధురాలు



కందుకూరులో ఓటేసిన కుటుంబసభ్యులు



పోలింగ్ కేంద్రానికి వృద్ధురాలిని వీల్ చైర్ మీద తీసుకువస్తున్న సిబ్బంది



తన తల్లిని ఓటు వేయడానికి తీసుకొస్తున్న శ్రీనివాస్



రామచంద్రగూడ తండాలో ఓటు హక్కు
వినియోగించుకొని సిరా గుర్తు చూపిస్తున్న యువకులు



క్యూలైన్‌లో నిల్చున్న ఓటర్లను పలకరిస్తున్న
మంత్రి, బీఆర్‌ఎస్ అభ్యర్థి సబితాఇంద్రారెడ్డి